


# పతివ్రత

మునిపల్లె లక్ష్మీరమణకుమారి

"అనసూయ మహా పతివ్రత"

"అనసూయ మహా సాధ్వి"

"అలాంటి భర్తతో అనసూయ కాబట్టి నెట్టుకొస్తోంది సంసారం"

"అతనెలాటి వాడైనా పల్లెత్తు మాట అనదు చూడండి. మనం చెప్పినా నమ్మదు. పైగా మా వారు బంగారం లాంటి వారు మా కాపురం చూసి గిట్టని వాళ్ళు ఏదో అంటారు అవన్నీ నేను నమ్మను అని తోసి పారేస్తుంది."

"ఎలాగైనా చాలా అణకువ, సహనం కలది సుమండీ" యివన్నీ లోకులు అనసూయ గురించి చెప్పే కబుర్లు. ఆమె అంటే అందరికీ చాలా మంచి అభిప్రాయం ఉంది నిజంగా అనసూయ సహనం సర్దుకుని పోయే గుణం చెప్పకో తగ్గవి. వాటిని ఎవరూ కాదన లేరు.

మరి అనసూయ భర్తని అంతా అలాగ అంటున్నారు. అంటే మీరు దురభిప్రాయ పడవచ్చు. అతను తాగుబోతో, వ్యభిచారో లేక పేకాటలోనో గుర్రప్పందాలలోనో డబ్బు తగ లేస్తాడే మోనని అనుకోవచ్చు.

కానీ అలా అనుకుంటే మీరు పొరపాటు పడ్డారన్న మాటే. అనసూయ భర్త రాజారావు తాగుబోతు కాదు, వ్యభిచారి కాదు, పేకాట ఆడడు, గుర్రప్పందాల జోలికి పోడు.

కానీ ఉన్నది ఒకే ఒక దుర్గుణం.

అది ఆడవాళ్ళని కన్నార్పకుండా చూసే గుణం. ఆడగాలి తగలగానే ఆగి పోతాడు. అది ఒక్కటే... ఆ గుణం ఒక్కటే అనసూయ మనసుని ముక్కలు ముక్కలు చేసింది. ఆమె హృదయాన్ని బాధపెట్టింది. ఆమె ఎన్నో సార్లు ఎంతో అవమానం ఎదుర్కొనేట్లు చేసింది.

పెళ్ళి అయిన కొత్తల్లోనే అనసూయ తన భర్తకు పరాయి ఆడవాళ్ళను కన్నార్పకుండా చూసేగుణం ఉందని తెలుసుకొంది. కానీ అతను మారుతాడని ఆశించింది. అంతా కుర్ర చేష్టలు కాలం గడిస్తే ఆ గుణం పోతుంది అనుకుంది.

అనసూయతో కలసి నడుస్తున్నా సరే అతను ఎక్కడన్నా ఆడవాళ్ళు కాస్త అందమైన వాళ్ళు కనబడితే వెంటనే ఆగిపోయేవాడు. ఏదో ఒక వంకతో ఆగి వాళ్ళను పరిశీలిస్తూ నిలబడేవాడు.

అతనలా కళ్ళప్పగించి చూస్తూ ఉంటే ఒక్కొక్కళ్ళు మొహం చిట్లించుకొని ఊరుకునే వాళ్ళు, ఒకొక్కళ్ళు చిన్నగా గుణుక్కునే వాళ్ళు. ఇంకొ కళ్ళు చీదరించుకొనే వాళ్ళు. మరీ సహించ లేని వాళ్ళు తిట్టిపోసే వాళ్ళు. యిలాటి సంఘటనలు రోజు అతను ఆఫీసుకెళ్ళి వచ్చేలోపల రెండు మూడైనా జరిగేవి. ఆ రాత్రి లోపల ఆ సమాచారం అనసూయకు చేరి పోయేది.

"అనసూయా. యివాళేం జరిగిందోతెలుసా. నేనూ మీ వారూ ఒకే బస్సులో వస్తున్నాం. మా బస్సులోనే ఇంకా చాలా మంది కాలేజీ అమ్మాయిలు ఉన్నారు.

మీ వారు వాళ్ళల్లో యిద్దరివైపు అలాగే చూస్తూ నిలబడి ఉన్నారే. అంత కళ్ళప్పగించి చూస్తూ ఉంటే ఎంత మంచి అమ్మాయిలైతే మాత్రం ఒళ్ళు మండదూ. అక్కడికీ రెండు మూడు సార్లు ఎలా చూస్తున్నాడో గుడ్ల గూబలాగా అన్నారు. అయినా మీ వారు అలాగే వాళ్ళవైపు చూస్తూనే ఉన్నారు. దిగిపోయే టప్పుడు వాళ్ళు పిచ్చివెధవ ఎప్పుడూ ఆడ వాళ్ళను చూడలేదు కాబోలు అనుకుంటూ దిగిపోయారు" యిలాటి డైలాగులెన్నో చేరేవి అనసూయకు.

అనసూయ బాధ పడేది. ఏడ్చేది. కళ్ళు మూసుకున్నా తెరిచినా ఏ పని చేస్తున్నా, భర్త పరాయి ఆడవాళ్ళను తదేకంగా చూస్తున్న దృశ్యం కనిపించేది. ఆ వెంటనే ఆ ఆడవాళ్ళు చీదరించుకొంటున్నట్లు, తిడుతున్నట్లు యింకో దృశ్యం.

అనసూయ మనసు విలవిలలాడేది. ఎందుకు? ఎందుకు భర్త ఇంకో ఆడదానివైపుచూసేది?

తను అందగత్తె. అన్ని లక్షణాలు ఉన్నది. అతన్నే తన సర్వస్వంగా భావించి, అతనే తన దేవుడని కొలుచుకొంటోంటే. ఇంత చేసినా భర్త ఇంకొక ఆడదాని వైపు చూడటం ఎందుకు.

"ఊరికే అలా చూస్తారు. మనసులో ఏ భావం ఉండదు. అలా చూడటం ఆయన కలవాటు" అన్నది ఒకసారి.

"ఊరికే ఎందుకు చూస్తారు. ఊరికే చూసే మనిషి మగవాళ్ళను చూడడేం, ఆడ వాళ్ళనే ఎందుకు చూస్తారు. ఏ భావం లేకుంటే ఎందుకలా చూస్తారు" అన్నది ఎదురింటి గడుసు అమ్మాయి.


మాట్లాడకుండా ఊరుకున్నది అనసూయ.

ఆ అమ్మాయి అన్నది నిజమే. కానీ ఏం చేస్తుంది. ఏదో ఒకటి చెప్పి సమర్పించాలి అనుకొంది. చేతకాక ఊరుకొంది.

" ఏ పనిచేస్తున్నా, భర్త పరాయి ఆడవాళ్ళను తదేకంగా చూస్తున్న దృశ్యం కనిపించేది. ఆ వెంటనే ఆ ఆడవాళ్ళు చీదరించుకున్నట్లు, తిడుతున్నట్లు ఇంకో దృశ్యం. అనసూయ మనసు విలవిలలాడేది. "

ఏం చెయ్యలేక మాటలతో రుసరుస లాడేది. తను పట్టించుకొనే వాడుకాడు.

తనకు భర్త అలవాటు తెలిసి పోయిందన్న ంగతి మాత్రం అనసూయ ఎక్కడా బయట డేది కాదు. ఏ విషయమైనా ఎదుటి మనిషికి



తెలిసి పోతుందేమో ననే భయం ఉంటేనే బెరుకు ఉండేది. ఒకసారి తెలిసి పోయాక యిక భయం ఉండదు. అందుకే తనకు తన భర్త సంగతి ఏమీ తెలియనట్లు అతని ముందు నటించేది.

ఊళ్ళో అతని సంగతి తెలిసిన వాళ్ళు ఎక్కువ గౌరవం యివ్వరు. వెటకారాలు వెక్కిరింపులు మామూలే. అతను మాత్రం అవేవీ లెక్క చేయకుండా ఉండేవాడు. తన అలవాటు ఏ మాత్రం మార్చుకోలేదు.

ఒకసారి... యిద్దరూ కలసి బస్సులో ఎక్కడికో వెళ్తున్నారు. సాధారణంగా భర్తతో ఎక్కడికన్నా వెళితే అనసూయ ఆటోలోనే వెళుతుంది. ఆ రోజు ఆటో దొరకలేదు. యిద్దరూ బస్సు ఎక్కారు. బస్సు ఎక్కితే అతను యిక పరాయి ఆడవాళ్ళవైపు చూడటం ఆపడు. అందుకే బెరుకు బెరుకుగానే బస్సులో ఎక్కింది అనసూయ. బస్సు రష్‌గానే ఉంది. రాజారావు బస్సులో వెనక ఉన్న మగవాళ్ళనందర్నీ తోసుకుంటూ వచ్చి ముందుగా అనసూయ పక్కన నిలబడ్డాడు. అనసూయ పక్కన చాలామంది అమ్మాయిలు నిలబడి ఉన్నారు. అందులో ఒక అమ్మాయి సన్నగా తెల్లగా పొడుగ్గా చాలా అందంగా ఉంది. ఆ అమ్మాయిని రెప్ప వాల్చకుండా చూడటం మొదలు పెట్టాడు రాజారావు. కొద్దిసేపయాక ఆ అమ్మాయి గ్రహించి మొహం చిట్లించుకుంది. రాజారావు లక్ష్యంచెయ్యలేదు. అలాగే అలాగే చూస్తున్నాడు. కొద్ది సేపయాక ఆ అమ్మాయి పక్కనున్న యింకొక అమ్మాయితో ఏదో చెప్పి గొణుక్కుంది. యిద్దరూ నవ్వుకొన్నారు. అనసూయకు ఒంటి మీద తేళ్ళూ జెర్రులూ

పాకుతున్నట్లు ఉంది. రాజారావు తన ఆనందాన్ని పోగొట్టు కోవటానికి ఏ మాత్రం యిష్టపడని వాడిలాగా అలాగే చూస్తున్నాడు ఆ అమ్మాయి వైపు.

యింతలో ఒక సంఘటన జరిగింది. కొద్దిగా ఎత్తు పల్లాలున్న రోడ్డుమీద వెళ్తోంది బస్సు. ఒక గుంట మీద నుంచి వెళ్తున్నప్పుడు చిన్న జెర్క్ మాదిరిగా అయింది. యింతలో ఇంకేదో వాహనాన్ని తప్పించు కొనేందుకు బ్రేక్ వేశాడు డ్రైవర్.

ఆ అమ్మాయినే ఆనందంతో చూస్తూ యిహలోకాన్ని మర్చిపోయి ఉన్న రాజారావు ఆ సడన్ బ్రేక్‌కి తూలి నిలదొక్కుకో లేక ఆ అమ్మాయి మీదే పడ్డాడు విధివశాత్తూ.

ఆ అమ్మాయి చీదరించుకొని దులపరించుకొని అతన్ని తోసేసింది. యింతలో వెనుక నిల్చున్న వాళ్ళల్లోంచి ఒక భారీ విగ్రహం వచ్చి రాజారావు కాలర్ పట్టుకుంది.

రాజారావు బిత్తర పోయాడు.

"ఏంటి... ఏంటి" అన్నాడు.

"ఏమిటి. నువ్వు మా చెల్లెల్ని అలాగే చూస్తూనిలబడ్డం నేను గమనిస్తూనే ఉన్నాను. ఇడియట్. బ్రేక్ నెపంతో మీద పడతావా."

అతను రాజారావు చెంపలు వాయించాడు. అనసూయ కలగ జేసుకొని సర్ది చెప్పబోయినా లాభం లేక పోయింది. ఆ భారీ వ్యక్తి అనసూయను కూడా చీదరించుకొన్నాడు.

"చాల్లేవమ్మా. పెద్ద చెప్పొచ్చావు. అతని వాలకం అంతా చూస్తూనే ఉన్నాను, వెనుక నుండి అతను చేసిందానికి సిగ్గుతో తలవంచు కోవటం పోయి ఇంకాపైగా సమర్థిస్తావా" అతను యింకా చాలా మాటలన్నాడు.

బస్సులో జనం నవ్వులు, వెక్కిరింపులూ, రకరకాల మాటలు.

అందులో కొందరు మనస్తత్వ శాస్త్రవేత్తలు కూడా ఉన్నట్లున్నారు.

"అసలు కొందరు యిలా పరాయి ఆడవాళ్ళ వెంట ఎందుకు పడతారో తెలుసా. యింట్లో సరైన సుఖం, శాంతి దొరకనప్పుడు."

"కొందరుశాస్త్రజ్ఞులు ఏమన్నారంటే చాలా కేసుల్లో తల్లిగానీ లేక ఏ యితర కుటుంబ సభ్యులు కానీ మంచి కారెక్టర్ కలవాళ్ళు కాకపోతే ఆ కుటుంబంలోని పిల్లలు స్త్రీల పట్ల మంచి అభిప్రాయం ఉండక అలా ప్రవర్తిస్తారట. వీళ్ళు స్త్రీ పవిత్రతకు విలువనిస్తుందని నమ్మరు. అందుకే ప్రతీస్త్రీని చులకనగా కేవలం ఆ దృష్టితోనే చూస్తారుట" ఇంకొక వ్యక్తి ఉపన్యాసం ధారాళంగా సాగిపోతోంది.

పార్వతీ దేవిలాంటి అత్తగారినీ, పవిత్రతకు మారుపేర్లని పేరు పొందిన ఆడపడుచులనూ తలచుకొని సన్నగా వణికింది అనసూయ వాళ్ళ వ్యాఖ్యానాలకు, రాజారావు కుటుంబ సభ్యులై నందుకు వాళ్ళు కూడా మాటలు పడవలసి వచ్చిందని మనసులోనే బాధ పడింది.

ఆ నెక్స్ట్ స్టాప్ లోనే దిగిపోయారు యిద్దరూ యింకా ముందుకి ఆ బస్‌లోనే ప్రయాణం చేయటానికి మొహం చెల్లక.

కళ్ళనీళ్ళు తిరుగుతున్నాయి అనసూయకు. "మీ ప్రవర్తన మార్చుకోరా ఏమిటీ వింత ప్రవృత్తి. యిద్దరు బిడ్డల తండ్రినని మర్చి పోయారా" అని అడిగింది విసురుగా.

రాజారావులోని పురుషాహం కారం కోపంతో విరుచుకు పడింది.

"చాల్లే నోర్మూయ్, దాన్నెవడు చూశాడసలు. ఏదో అపార్థం చేసుకొని వాడలాగ అరుస్తున్నాడు కానీ."

"ఎందుకు చూడలేదు. బాగానే చూశారు. ఈ అమ్మాయినే కాదు, నా పెళ్ళయినప్పట్నుంచీ గమనిస్తూనే ఉన్నాను. ప్రతీ ఆడదాన్నీ కన్నార్పకుండా చూడటమే" వెక్కుతూ అన్నది.

రాజారావుకి ఒళ్ళు మండి పోయింది.

"చూస్తానే చూస్తాను. నా కళ్ళు. నా యిష్టం. నాయిష్టమొచ్చినట్లు ఉంటాను. నువ్వు నోరు మూసుకొని పడుండు. నోరెత్తావా జాగ్రత్త" అన్నాడు.


అనసూయ లోలోపలే ఏడ్చింది. నోరు మూసుకుని ఊరుకున్నది.

కాలం గడుస్తోంది. అతని ప్రవర్తనలో మార్పులేదు.

ఒకసారి అనసూయ పుట్టింటికి వెళ్ళి పోతానని బెదిరించింది.

"మహారాజులా వెళ్ళు. కానీ ఒక్కమాట. మళ్ళీ ఈ గడప తొక్కావో.... " అన్నాడు రాజారావు ఖండితంగా.


అనసూయకు మళ్ళీ ఏడుపొచ్చింది. తనకు పుట్టింటి వేపు ఆదుకొనే వాళ్ళు ఎవరూ లేరు. అందరూ చీదరించే వాళ్ళేగానీ ఆదరించే వాళ్ళు ఎవరూ లేరు. ఈ యిల్లు దాటి వెళితే తనకు దిక్కులేదు. తనకు చదువులేదు. ఉద్యోగం లేదు. ఆస్తిలేదు, ఆదరించే దిక్కులేదు. ఏమీ లేకుండా ఏ ఆధారం లేకుండా ఊరికే అతనికి ఎదురు తిరిగితే ఏం లాభం. అతనికి యింకా చులకనై



**తెలీదు**

మాష్టారు రవిని నిలబెట్టారు.
"గుడ్ కి ఆపోజిట్ ఏమిటి?"
"తెలీదు" చెప్పాడు రవి.
"మేన్ కి ఆపోజిట్?"
"తెలీదు"
"పోనీ..తెలుసుకి ఆపోజిట్?"
"తెలీదు"
"పర్లే నాయనా..ఇదైనా తెలిసింది.."
అన్నారు మాష్టారు.

—డి.సీతాదేవి(తెనాలి)



# స్నేహలత

**ఎస్. వసంత్ కుమార్**

ఎల్.ఎమ్.ఇ. రెండో సంవత్సరం. వయసు 19 సం. కలం స్నేహం, నవలలు చదవడం, క్రికెట్ కామెంట్రీ వినడం, కారమ్స్ ఆడడం ఇష్టాలు. కేరాఫ్ బి. వెంకటస్వామి, ఎస్.ఆర్.టి. 724, సనత్ నగర్, హైదరాబాద్–500 018

*సిహెచ్.వి.రాజశేఖర్

పోస్టల్ అసిస్టెంట్. వయసు 21 సం''లు. కారమ్స్ ఆడడం, పుస్తకాలు చదవడం హాబీలు. నందిపేట్ పోస్ట్, నిజామాబాద్ జిల్లా–503 212.

*పి. ఈశ్వర్

బి.కాం. వయసు 25 సం''లు. ప్రకృతి ఆరాధన, పత్రికా పఠనం, సినిమాలు చూడడం హాబీలు. ఇంటి నం. బ్లాక్ 42ఎఫ్–2, ఎ.పి.హౌసింగ్ బోర్డ్, బాగ్‌లింగంపల్లి, హైదరాబాద్.

*టి.సురేష్ బాబు

బి.ఇ.ఫైనల్. వయసు 21 సం''లు. నవలలు చదవడం, సంగీతం, సినిమాలు చూడడం యిష్టాలు. రూమ్ నెం.325, సిక్స్త్ బ్లాక్, ఎం.ఐ.టి. హాస్టల్స్, మణిపాల్–576 119.

*డి.గోపాలకృష్ణ

ఇంటర్. వయసు 20 సం''లు. కలం స్నేహం, క్రికెట్ కామెంట్రీ వినడం. బాడ్మింటన్ ఆడడం హాబీలు. సన్నాఫ్ సూర్యనారాయణ మూర్తి, ప్రకాశరావు పాలెం–534 114, తాడేపల్లిగూడెం తాలూకా, పశ్చిమ గోదావరి జిల్లా.

*ఎన్.రమేష్‌కుమార్

ఇంటర్. వయసు 17 సం''లు. క్రికెట్ ఆడడం, పత్రికా పఠనం, సినిమాలు చూడడం హాబీలు: సన్నాఫ్ ఎస్.వి.రమణారావు, బ్లాక్–6డి, సెంట్రల్ రెవెన్యూ బిల్డింగ్స్, డాబా గార్డెన్స్, విశాఖపట్నం–20.

*ఎల్.వి.ప్రసాద్

ఎం.బి.బి.ఎస్. వయసు 23 సం''లు. క్రికెట్ ఆడడం, వ్యాయామం, కలం స్నేహం హాబీలు. 10–3–18, సాం బశివపేట, గుంటూరు.

*బి.శ్రీనివాస్

ఎల్.ఎమ్.ఇ. ద్వితీయ. వయసు 18 సం''లు. ఫుట్‌బాల్ ఆడడం, పత్రికలు చదవడం, కలం స్నేహం హాబీలు. సన్నాఫ్ బి.ఆనందరావు, ఇంటి నెం.27–22–1, బాదరా రోడ్, విశాఖ పట్నం–530 001.

*ఆర్.వి.రాఘవయ్య

బి.టెక్.ఫైనల్. వయసు 21 సం''లు. స్టాంపుల సేకరణ, కలంస్నేహం, పత్రికా పఠనం హాబీలు. రూమ్ నెం.11, కె.ఐ.టి.ఎస్.హాస్టల్, కాకతీయ కెనాల్ కాంపస్, వరంగల్–15.

*జి.సుధీర్ కుమార్

బి.టెక్.తృతీయ. వయసు 19 సం''లు. కలంస్నేహం, సంగీతం వినడం, క్రికెట్ ఆడడం, ప్రకృతి ఆరాధన హాబీలు. రూమ్ నెం.203, ఇంజినీరింగ్ హాస్టల్, కె.ఎస్.ఆర్.ఎమ్. కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్, కడప–516 001.

*ఎ.వేణుగోపాల్

బి.యస్సీ. వయసు 18 సం''లు. కవితలు రాయడం, ప్రకృతి ఆరాధన, సినిమాలు చూడడం హాబీలు. రూమ్ నెం.103, హాస్టల్–సి, బి–బ్లాక్, ఆంధ్ర ప్రదేశ్ అగ్రికల్చరల్ యూనివర్శిటీ కాంపస్, రాజేంద్రనగర్, హైదరాబాద్ –500 030.

*శ్రీనివాస్ రెడ్డి

ఇంటర్. వయసు 18 సం''లు. పుస్తకాలు చదవడం, సినిమాలు చూడడం, రేడియో వినడం హాబీలు. ఇంటి నెం.2–10–7[illegible]16, విద్యానగర్, కరీం నగర్.

*టి.శంకర్

ఇంటర్. వయసు 17 సం''లు. రేడియో వినడం, పుస్తకాలు చదవడం, కలంస్నేహం హాబీలు: 5–2–6[illegible]ఎ, న్యూ కొత్తూర్, హన్మకొండ, వరంగల్–506 001.

*వి.రమణారావు

బి.టెక్. ఫైనల్. వయసు 21 సం''లు. ప్రకృతి ఆరాధన, కలంస్నేహం, హాకీ ఆడడం హాబీలు. అజంతా 119, ఇంజినీరింగ్ కాలేజ్, అనంతపురం–515 002.

*జి.తిరుపతిరావు

బి.కాం. వయసు 20 సం''లు చదరంగం ఆడడం, డిస్కో–డాన్స్, నవలలు చదవడం హాబీలు. 6–3–636, ఖైరతాబాద్, రాజ్‌భవన్ రోడ్, హైదరాబాద్–500 004.

*ఎ.లక్ష్మణ్

ఎస్.ఎస్.సి. వయసు 20 సం''లు సినిమాలు చూడడం, పత్రికలు చదవడం హాబీలు. 1–6–21[illegible]సి, జమిస్తాన్‌పూర్, పార్సీగుట్ట, హైదరాబాద్.

*ఆర్.వెంకటేశ్వరరావు

ఎల్.ఎమ్.ఇ. ద్వితీయ. వయసు 19 సం''లు. సినిమాలు చూడడం, నవలలు చదవడం, కవితలు రాయడం హాబీలు. రూ నెం.5, ప్రభుత్వ పాలిటెక్నిక్ హాస్టల్, నిజామాబాద్ 503 002.

*కె.శంకరప్ప

ఎల్.సి.ఇ. తృతీయ. వయసు 18 సం''లు. రేడియో వినడం, నవలలు చదవడం, కామెంట్రీ వినడం హాబీలు. రూమ్ నెం.18, గవర్నమెంట్ పాలిటెక్నిక్ హాస్టల్, అనంతపురం–515 002.

*పి.ప్రభాకరరెడ్డి

బి.ఎ. వయసు 21 సం''లు. క్రికెట్ కామెంట్రీ వినడం, నవలా పఠనం, కలంస్నేహం హాబీలు. సత్తన్‌పల్లి పోస్ట్, ఖానాపూర్ తాలూకా, ఆదిలాబాద్ జిల్లా–504 203.

**వి.రఘునాథరావు**

బి.కాం. వయసు 23 సం.లు. కామెంట్రీ వినడం, సినిమాలు చూడడం, కలం స్నేహం హాబీలు. కేరాఫ్ పి.వి.సుబ్బారావు, ఇంటి నెం.4–7–8(3), కొత్త అగ్రహారం వీధి, విజయనగరం–531201.

ఎస్. బద్రీనారాయణ

బి. కాం. ఫైనల్. వయసు 22 సం''లు. కలం స్నేహం, స్టాంపులు, నాణాల సేకరణ హాబీలు. పుడిపెద్దవారి స్ట్రీట్, బరంపురం–760 009, ఒరిస్సా.

ఎం. లక్ష్మీకాంతం.

ఇంటర్. వయసు 22 సం''లు. పత్రికాపఠనం, కలం స్నేహం, సినిమాలు చూడడం హాబీలు. మల్లాపురం పోస్ట్, మేటుపల్లి తాలూకా, కరీంనగర్ జిల్లా.

---

పోతుంది. యింట్లో ఈ మాత్రం శాంతి కరువై పోతుంది. జీవితంలో సుఖం లేకుండా పోతుంది.

అందుకే ఒక నిర్ణయానికి వచ్చింది అనసూయ. అప్పట్నుంచీ భర్తను వెనకేసుకొని రావటం మొదలు పెట్టింది. ఎవరేం చెప్పినా వినదు. ''మా ఆయన మహానుభావుడు. ఆయన ఏ పాపమూ ఎరగడు. మీకు గిట్టక ఏవో కబుర్లు చెపుతున్నారు'' అంటుంది ఖండితంగా.

ఇరుగూ పొరుగూ, చుట్టాలూ స్నేహితులూ తెల్లబోవటం మొదలు పెట్టారు.

అనసూయ ఒక విషయం గమనించింది. తను ఒకే మాట మీద ఉండి ఖండితంగా తన భర్త ఎవరి వైపు చూడడని నొక్కి వక్కాణిస్తే ఎవరూ ఇంకేం మాట్లాడలేరు.

కాలక్రమాన అందరూ ఆమెతో భర్త గురించి చెప్పటం మానేశారు.

అనసూయకు మహా పతివ్రత భర్త ఏం చేసినా నోరెత్తకుండా భరిస్తుంది'' అని పేరు వచ్చింది, కాలక్రమేణా.

తనకింకేం చేతకాక సహనాన్ని శరణు జొచ్చిందని అనసూయకే తెలుసు.

అందుకే అలా ఎవరైనా పొగుడుతుంటే నవ్వు వస్తుంది. దాన్ని లోపలే అణచుకొని ''మా వారు దేవుడు. ఆయన దొరకడం నా అదృష్టం'' అంటూ ఉంటుంది అందరితో.

చూపుల రావు రాజారావు భార్య అనసూయ మనసు ప్రశాంతంగా ఉంటోంది యిపుడు. *